# మహిళా సాధికారతే లక్ష్యం

## హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

### ముదిమాణిక్యంలో మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ



చిగురుమామిడి, జనత న్యూస్: మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషితో ముందుకు సాగుతోందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న 'స్ఫూర్తి' గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సర్పంచ్ బోయిని రమేష్‌తో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సదుపాయం కల్పించినందుకు స్ఫూర్తి మహిళా సంఘం సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుదరి పరశురాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. కుతుబుద్దీన్, మాజీ ఎంపీటీసీ చీల లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్, జగన్, మునీందర్, పరశురాములు, రేణుక, వివోఏ వసంత, వివో అధ్యక్షురాలు పుష్ప, గ్రామ కార్యదర్శి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి.. అయిలేని మోహన్ రెడ్డి


## ఘనంగా 30వ వర్ధంతి వేడుకలు



హుస్నాబాద్,జనత న్యూస్ : హుస్నాబాద్ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి, కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేసిన ప్రజా నాయకుడు, కీర్తిశేషులు కామ్రేడ్ అయిలేని మోహన్ రెడ్డి 30వ వర్ధంతి వేడుకలను గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మోహన్ రెడ్డి కుమారుడు అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి దాదాపు 25 సంవత్సరాల పాటు భారత కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ నిరంతరం ప్రజల కోసం పని చేశారని గుర్తు చేసుకున్నారు. అప్పటి పీపుల్స్ వార్ పార్టీ నాయకులు కొందరు వాస్తవాలు తెలుసుకోకుండా, తప్పుడు సమాచారంతో తన తండ్రిని పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా చిత్రీకరించి అన్యాయంగా హతమార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో తమ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురై రోడ్డున పడిందని, అయినప్పటికీ నిజాయితీగా పని చేసిన నాయకులు భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. మోహన్ రెడ్డి మరణం హుస్నాబాద్ ప్రాంతానికి తీరని లోటని, ఆయన అనేక కార్మిక సంఘాలకు నాయకత్వం వహించి వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ప్రజల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆయన ఆశయాలను యువతరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. అన్వర్ పాషా, బీఎస్పి నాయకులు పచ్చిమట్ల రవీందర్, సిపిఐ నాయకులు కొయ్యడ కోరయ్య, సిపిఎం నాయకులు గుగులోతు శివరాజ్, టిడిపి నాయకులు వర్యోగుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్, సూరంపెల్లి పర్శరాములు, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, కందుకూరు సతీష్, బత్తుల జీవన్, మంద జానకిరామ్ రెడ్డి, బండి రమణ రెడ్డి, గూగులోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ నాయకులు బత్తుల రవీందర్, గిరిజన నాయకులు భాస్కర్ నాయక్, బొడ్డు రాజ్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# అంగన్వాడీ సెంటర్ వద్ద ప్రమాదకరమైన కరెంటు స్తంభం

జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్ర అనుబంధం గ్రామమైన పాపయ్యపల్లి లో అంగన్వాడి సెంటర్ వద్ద కరెంటు స్తంభం ప్రమాదకరంగా ఉందని , చిన్నపిల్లలు ఉండే ప్రదేశం ఏదైనా ప్రమాదకరం జరగకముందే విద్యుత్ సిబ్బంది స్తంభాన్ని తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నట్లు వార్డు సభ్యులు లోనే నర్సింగారావు పత్రికా ప్రకటనలో తెలిపారు.



# యూరియా యాప్ వద్దన్న రైతులు




తిమ్మాపూర్, జనతా న్యూస్ యూరియా బస్తాల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా యాప్ మాకు వద్దంటూ, చదువుకోని మాకు తిప్పలు అవుతుందని రైతులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ సమావేశం గురువారం సంఘం ఆవరణలో జరిగింది. సొసైటీ ప్రత్యేక అధికారి వెంకట శివ నాగేంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. యూరియా కొరత, అప్ ద్వారా బుకింగ్ పైన రైతులు మాట్లాడారు. ఆరు శాతం డివిడెండ్ బోనస్ పంపిణీ చేయాలని, తనఖా పెట్టిన రుణాలు ఇవ్వాలని తీర్మానం చేశారు. రైతుల ద్వారా ఎన్నిక జరిపి పాలకవర్గంను ఎన్నుకోవాలని, నామినేట్ ద్వారా వద్దని రైతులు తెలిపారు. జమ ఖర్చులను చదివి వినిపించి సభ్యుల సమక్షంలో ఆమోదం పొందారు. పోరండ్ల పాఠశాలకు విద్యా నిధి ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశంలో సభ్యుల చేసిన తీర్మానం మేరకు బోనస్ పంపిణీ, మార్టిజ్ రుణాల చెల్లింపులు చేస్తామని ప్రత్యేక అధికారి వెంకట శివ నాగేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జీ

జలాలుద్దీన్ అక్బర్, పోరండ్ల సర్పంచ్ ఆశోద శ్రీనివాస్, సంఘం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి స్వామి రెడ్డి, ముసుకు మోహన్ రెడ్డి, ఎస్ఎల్ గౌడ్, ఇంచార్జీ సీఈవో శ్రీనివాస్, సంఘం మాజీ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# ఉల్లంపల్లిలో పశువులకు గాలికుంటు టీకాలు



చిగురుమామిడి,జనత న్యూస్:మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గాలికుంటు( ఎఫ్ఎండి)వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతమైంది. మండల పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది గ్రామంలోని పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యం గ్రామ ఆర్థికాభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా పశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పాల దిగుబడి పెరుగుతుందని సూచించారు. వ్యాధి లక్షణాలు, నివారణోపాయాల గురించి పశువైద్యాధికారి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కానవేని శివకుమార్, పాలకేంద్ర చైర్మన్ పత్తేం రవీందర్, కోల ప్రభాకర్, బల్లు సుధాకర్, ఎనగందుల మహేందర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సుందరగిరిలో 28న గొర్రెలు, మేకల సంత వేలం




చిగురుమామిడి,జనత న్యూస్: మండలంలోని సుందరగిరి గ్రామ పంచాయతీ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను గొర్రెలు, మేకల వారసంత నిర్వహణకు ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి తెలిపారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఈ వేలం వివరాలను వెల్లడించారు. గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ నిర్వహించే ఈ టెండరు ప్రక్రియలో టెండర్ దారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ వేలంలో పాల్గొనే వారు ముందుగా 50 వేల రూపాయల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, ఇందులో 2 వేల రూపాయలు నాన్ రిఫండబుల్ మొత్తంగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. వేలంలో అత్యధిక పాట పాడిన వారు నిర్ణీత సొమ్ములో సగాన్ని తక్షణమే చెల్లించి రశీదు పొందాలని, మిగిలిన సగం మొత్తాన్ని అక్టోబర్ 2026 లోపు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ సంత నిర్వహణ గడువు ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు మాత్రమే అమల్లో ఉంటుందని తెలిపారు. వేలంలో ఆశించిన స్థాయిలో పాట రాకపోతే వేలం వాయిదా వేసే అధికారం పంచాయతీకి ఉంటుందని, ఇతర నిబంధనలన్నీ గ్రామ పంచాయతీ అనుమతికి లోబడి వర్తిస్తాయని సర్పంచ్ పేర్కొన్నారు.

# ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అరెస్ట్



జనత న్యూస్ బెజ్జంకి : ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ హామీని విస్మరించిందని , నిరసన వ్యక్తం చేయడం కోసం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ ను గురువారం పోలీసులు అడ్డుకొని స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, తక్షణమే నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ హామీని అమలుపరిచి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని పేర్కొన్నారు.

# బద్రాచలం సీతారాముల కళ్యాణ తలంబ్రాల బుకింగ్ ప్రారంభం



కరీంనగర్, మార్చి 26: బద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ముత్యాల తలంబ్రాల బుకింగ్‌ను కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్టీసీ కార్గో ద్వారా తలంబ్రాలను బుక్ చేసి, సంబంధిత సిబ్బందికి నగదు చెల్లించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు అవసరమైన మున్సిపల్ సిబ్బంది, ప్రజలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో కౌంటర్‌ను సంప్రదించి బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నగర ప్రజలందరికీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు పాల్గొన్నారు.

